## ఫేషన్ పోలీస్!! - by SKU

Back Home

మనకి పరిచయం వున్న మనుషులు ఒకోసారి చిత్రమైన పరిస్థితుల్లో జ్ఞాపకానికి వస్తూ వుంటారు. నిన్న లాంగ్ వీకెండ్, పైగా, టాక్స్ రిటర్న్ లు ఫైల్ చేయటానికి టైము దగ్గర పడుతోంది, బయట మంచి ఎండగా వుంది.. కాసేపు మా రీడో సెంటర్ దగ్గర గార్డెన్ లో ఎండలో కూర్చుందాం అనిపించి బయలుదేరాను. పనులన్నీ అయిపోయాయి, సినిమా కూడా చూసాను, లంచ్ అయిపోయింది. ఒక పెద్ద కాఫీ తీసుకొని, నవల చదువుకోవటానికి ఎండగా వున్న ప్రదేశం వెతుక్కొని కూర్చున్నాను. ఇంతలో నా పక్కన గుప్పున వచ్చిన ఒక సెంట్ వాసన కి నాకు తలనెప్పి స్విచ్ వేసినట్టు మొదలైంది.

వెంటనే నాకు గుర్తొచ్చిన వ్యక్తి మా మాజీ బాస్ ఒకాయన! అయన కూడా అంతే, ఎక్కడన్నా బిజినెస్ మిటింగ్ వుందంటే నాకు తలనెప్పి తెప్పించేవారు. తన వాగుడు తో కదులెండి.. తన సెంట్ తో! ఎక్కడి కొన్నారో ఏం బ్రాండో ఏం సెంటో కానీ, చాలా స్ట్రాంగ్ వుండేది. బస్ లో ఇన్నాళ్ళ నుండీ ప్రయాణం చేస్తున్నా, ఈ సెంట్ లకి మాత్రం నా ముక్కు అలవాటు పడలేదు. చిన్నప్పుడు ఇలా సెంట్ లు వాడే వాళ్ళ గురించి మా అమ్మమ్మ ఒక శాస్త్రం చెప్పేది.. "రోజూ శుభ్రం గా స్నానాలు చేయని వాళ్ళకే ఈ సెంట్లూ, బొంట్లూ" అని! మరి మా బాస్ చూస్తే స్నానం చేసే టైపు లానే అనిపించేవారు.. మరి అంత స్ట్రాంగ్ సెంట్ ఎందుకో అర్థం కాదు. ఒకోసారి ఆయన మా క్యూబ్ దగ్గరకి వస్తే, నాకు ఉక్కిరి బిక్కిరి అయేది ఆ వాసన కి!

ఒక్క వాసన మాత్రమే కాదు.. ఆయన డ్రస్ అయే తరహా చూస్తే నాకు చాలా ఆశ్చర్యం వేసేది. ఎదో మడత నలగని బట్టలు వేసినంత మాత్రాన డీసెంట్ గా డ్రెస్ అయినట్టేనా? ఒకదానికి ఒకటి సూట్ అవని భయంకరమైన కాంబినేషన్లు అంటే ఆయన వేసే బట్టలని చూసి తెలుసుకోవచ్చు. నీలం సిల్క్ చొక్కా మీద తెలుగు దేశం పసుపు టై పెట్టిన మహానుభావులాయన! ఒకసారి మంచి మూడ్ లో వుండగా అడిగాను.. మీ బట్టలు కోసం ఎవరు షాప్ చేస్తారు ఎక్కడ నుండి కొంటారు మీ బట్టలు అని. దానికి అయన ఇచ్చిన బడాయి సమాధానం.. "నేను ప్యూర్ సిల్క్ తప్ప వాడను. మా మేనకోడలు కి టొరొంటో లో షాప్ వుంది. ఎక్కడెక్కడ నుండో సెలక్ట్ చేసి తెప్పిస్తుంది. నా బట్టలన్నీ అక్కడే కొంటాను". "ఒనోస్.. !!" అనుకున్నా మనసులో.

ఇంక ఒక మార్కెటింగ్ ఎక్సిక్యూటివ్ వుండేవారు. ఆయన అయితే జులపాల శాస్త్రి (క్షమించాలి!) లా వుండేవారు. పోనీ ఆ జుట్టేమన్నా భారీ జుట్టా అంటే అదీ కాదు. చీకేసిన మామిడి టెంక లెక్కన సగం తలకాయ మీద అసలు జుట్టు వుండేదే కాదు. వున్న నాలుగు వెంట్రుకలూ భుజాన్ని తాకుతూ వుండెవి. ఈ పైన చెప్పిన సిల్క్ శాత్రీ (నాకెందుకో సిల్క్ స్మిత గుర్తొచ్చారు ఈ మాట వాడగానే!) ఈయనకి డ్రెస్సింగ్ గురించి ఒకసారి క్లాస్ పీకారు.. జుట్టు అలా పెంచితే మంచి అభిప్రాయం కలగదు అని! పిన్న నాకు నవ్వు ఆగలేదు.. "మరి తమరి సంగతి ఏమిటి మహానుభావా?!" అనుకున్నాను మనసులో.

ఇంకో బాస్ వున్నారు. ఏమిటీ నీకు మీ బాస్ ల డ్రెస్సింగ్ గురించి కామెంట్లు చేయటం తప్ప వేరే పనేమీ లేదా? అని అడుగుతున్నారా? ఏం చేయమంటారు.. ఏ వ్యక్తి లో అయినా నేను నాకు తెలియకుండానే మొదట గమనించేది వాళ్ళు తమ గురించి ఎంత శ్రద్ధ చూపిస్తున్నారు అని. చూడండీ TV చానెల్స్ లో కొన్నిటిలో ఫాషన్ పోలీస్ అని వుంటారు. నాకు ఆ తరహా లక్షణాలు కొన్ని వున్నాయి అంతే! ఇంతకీ మా బాస్ గురించి చెప్తున్నాను కదా.. ఆయన డ్రస్సింగ్ చూస్తే నాకు

ఒకోసారి "బాబోయ్!" అనిపిస్తూ వుంటుంది. జీన్స్ పాంట్, అదే మెటీరియల్ జాకెట్ వేసి, దాని మీద పై పెట్టుకునే వ్యక్తి ని మీరు క్షమించగలరేమో కానీ నాకు బాధ వేసేస్తుంది. ఆయన బట్టలూ ఆయన ఇష్టమే.. కాదనను.. కానీ నలుగురి లోకి వస్తున్నప్పుడు కొంచెమన్నా కళా హృదయం కానక్కర్లేదు, నాలాంటి వాళ్ళ పట్ల జాలి హృదయమన్నా వుండద్దటండీ?!

ఇండియా లో ఒక ఫ్రెండ్ వుండేవారు. చక్కటి ఎత్తు దానికి తగ్గ లావు తో అచ్చమైన మార్కెటింగ్ ఎక్జిక్యుటీవ్ లా వుండేవారు. ఒకసారి ఎవో బట్టలు వేసుకొని ఎదో మార్కెటింగ్ మీటింగ్ కి వెళ్తూ ఆఫీస్ కి వచ్చారు. చాలా హేండ్సం గా అనిపించి నేను, ఇంకా అక్కడ వున్న ఇద్దరు ముగ్గురు అమ్మాయిలం అతనికి కాంప్లిమెంట్ ఇచ్చాం.. చాలా బా సూట్ అయింది ఆ డ్రెస్ ఆయనకి అని. పైగా, ఆ రోజు మీటింగ్ లో మంచి రిజల్ట్ వచ్చింది. అంతే, ఇంక ప్రతీ మీటింగ్ కీ అలానే డ్రస్ అవటం మొదలెట్టారు. చూసాం, చూసాం ఒకరోజు మా కొలీగ్ ఒకమ్మాయి "నువ్వు ఇలా అన్ని చోట్లకీ ఒకే బట్టలు వేసుకొని వెళ్తే, నీకు ఇంక బట్టలు లేవు కంపెనీ నీకు సరిగా జీతం ఇవ్వటం లేదు అనుకుంటారు" అని వేళాకోళం గా చెప్పింది. దానికి అతను చెప్పిన సమాధానం.. "ఏం లేదు, ఈ బట్టలు వేసుకుంటే ఏమిటో నేనెదో సూపర్ మేన్ అనే ఫీలింగ్ వస్తుంది.. ఈ ఫీల్ మోర్ కాన్ఫిడెంట్" అని. నిజమే ఏమో!

ఇంక మన సినిమా తారలని తీసుకుంటే, బయటకి వస్తే ఎలా డ్రస్ అవాలన్నది చాలా కొద్ది మంది నటీ నటులకి మాత్రమే తెలుసు. అందరి గురించీ చెప్పటం కష్టం కానీ, ఇద్దరి గురించి చెప్పకుండా వుండలేను. నా అభిమాన నటుడు మహేష్.. బోరింగ్ డ్రసింగ్ అంటే ఆయన్ని చూసి నేర్చుకోవాలి. మరి ఆయన భార్య, మాజీ మిస్ ఇండియా నమ్రత ఏమన్నా ఆయన వార్డ్ రోబ్ మారుస్తారేమో చూడాలి! మరొకరు.. నటి శ్రియ. భయంకరం గా డ్రస్ అవడం కానీయండి, మేకప్ కానీయండి ఆవిడ ని చూసి నేర్చుకోవచ్చు. (నాకు ఆమె సినిమాల్లో కూడా నచ్చరు అనుకోండి.. అది వేరే కారణాల వల్ల!)

అసలు వ్యక్తి గురించి చెప్పటం మర్చేపోయాను చూసారా.. అదే, ఈ మధ్య అంతర్జాతీయ ఖ్యాతి ని ఆర్జించిన మన ఐశ్వర్యా రాయ్ గారు పిదేశాల్లో జరిగే ఫంక్షన్లకి డ్రస్ అయే పిధానం కూడా నాకు తగని చిరాకు. అంతకి అంతా ఆవిడకి కూడా తనని పిమర్శించే వాళ్ళంటే చిరాకనుకోండి.. అది వేరే పిషయం. ఆవిడ చెప్పడం తనని పిమర్శించే వాళ్ళకి టేస్ట్ లేదు, వాళ్ళంతా తనని చూసి అసూయ పడి ఇలా అవాకులూ చవాకులూ పేలుతారు అని! సత్యం దేవుడికెరుక కానీ ఆవిడకి ఆస్కార్ అవార్డులకి ఆహ్వానం అందింది అని తెలుసుకొని.. ఈసారి ఎలాంటి డ్రెస్ వేసుకొస్తారో.. కొన్నాళ్ళు అది చూసి నవ్వుకోవచ్చు అని నాబోటి వాళ్ళం సరదా పడ్డాం.. కానీ మా దురదృష్టం.. మేడం గారికి షూటింగ్ వలన ఆస్కార్ అవార్డ్ లకి వెళ్ళటం కుదరలేదట! ప్చ్!

---

మీ సలహాలు, సూచనలు, అభిప్రాయాలు రచయిత్రి SKU కి తెలియపరచండి.
మీ అభిప్రాయాలు రచ్చబండ లో తెలియచేయండి